రాగం :

తాళం :

రచన : శ్రీ దాశరథి గారు

సంగీతం : శ్రీ పి.వి. సాయిబాబా గారు

గానం : బృందగానం

182. హృదయాలలో అమృతముప్పొంగి పొరలా

ప॥ హృదయాలలో అమృతముప్పొంగి పొరలా ॥2॥

మానవుడు మరల ప్రేమము వైపు వెడల

చెయ్ చెయ్యి కలిపి గుండియ గుండె నిలిపి

దేశమును లోకముగ చేదాము

కులమతాల బడాయి కూలద్రోద్దాము ॥హృదయాలలో॥

చ॥1 దేశభాషల గూర్చి వెక్కిరింపులు మాని

దేశ సౌభాగ్యమే ఆశయమ్ముగ పూని ॥2॥

ఏకమై లోకాల శోకాలు పోదోలి

ఆనంద గీతాల నాలపిద్దాము ॥2॥ ॥హృదయాలలో॥

చ॥2 ఆసేతు హిమశైలమఖిల భారతజాతి

ఏకమై యుండుటే ఎల్లరికి ఖ్యాతి ॥2॥

కలసిమెలసి ఉండగలుగుటే సౌఖ్యం

మనకు కావలె నేడు మనిషితో సఖ్యం ॥2॥ ॥హృదయాలలో॥